తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
27 ఆగస్టు 2025
Follow :

### పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలకు

# శాశ్వత విముక్తి

**శరవేగంగా కొనసాగుతున్న ఎస్ఎన్‌డిపి పనులు**

**మున్సిపల్ కమిషనర్,ఎస్ఎన్ డిపి అధికారులు,కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి**



**ఘట్కేసర్ ఆగస్టు, 26 జనంసాక్షి :**

వర్షాకాలం వచ్చిందంటే వరద నీటిలో ఇండ్లు మునిగిపోయి,ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయి,పిల్లల సర్టిఫికెట్లు తడిచిపోయి బిక్కుబిక్కున ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల కన్నీటి కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయి.బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిపేందుకు సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ఎన్ డిపి పనులు శరవేగంగా చకచకా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావుతో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఎస్ఎన్‌డిపి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమైన ఎస్ఎన్‌డిపి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలను తొలగించేందుకు కాంగ్రెస్ పెద్దల చొరవతో ఎస్ఎన్‌డిఎ పనులు పున:ప్రారంభమై యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలకు విముక్తి లభించబోతుంది. ఎస్ఎన్‌డిపి పనులు శరవేగంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు, ఎస్ఎన్‌డిపి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంట్రాక్టర్లకు పీర్జాదిగూడ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.





# బిజెపింసీలో.. అక్రమ నిర్మాణాలు

## అధికారుల అండతో రెచ్చిపోతున్న బిల్డర్లు

**రాజేంద్రనగర్,ఆగస్టు 26 (జనంసాక్షి) :**

అక్రమ నిర్మాణాలకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అడ్డాగా మారింది.

అధికారుల అండతో యథేచ్ఛగా అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కార్పొరేషన్ పరిధిలో వేల సంఖ్యలో నిర్మాణాలలో రోడ్లు అక్రమిస్తూ, కనీసం సెడ్ బాక్స్ లేకుండా, అనుమతులు లేని సెల్లార్లను సైతం అధికారులకు అందినంత ముడుపులు ఇచ్చుకొని దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్, కిస్మత్ పుర, బండ్లగూడ జాగీర్, గంధం గూడ, హిమగిరి నగర్, కపిల్ నగర్, రఘురాం నగర్ కాలనీ, పీరం చెరువు ప్రాంతాలలో అక్రమ నిర్మాణలు జోరుగా వెలుస్తున్నాయి. అనుమతులు లేని సెల్లార్లు, కనీస సెట్ బ్యాక్స్ లేని 20 అడుగుల రోడ్డులో బహుళ అంతస్తుల నిర్మాణాలు,రోడ్ల నాక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చలనం లేకుండా మౌనంగా ఉంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలలో అధికారులు పెద్ద మొత్తంలో మామూళ్ల మత్తులో జోగుతున్నారని కార్పొరేషన్ లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక మరికొన్ని బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు లేకుండా సొంత జోబులు నింపుకుంటూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని పలువురు అధికార, విపక్ష నాయకులు అట్టి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ లో ఫిర్యాదులు చేస్తున్నారు.

కట్టడి లేకుండా వందల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్న ఒక్కో అదనపు అంతస్థుల కు ఒక్కో నిర్మాణానికి ఒక రేటుగా లక్షల్లో వసూలు చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, భవన నిర్మాణాలు పూర్తికాకముందే రంగుల సున్నం వేసి, గదుల లోపల నిర్మాణాలు కొనసాగించడం అధికారుల ముడుపుల ప్రమేయంతోనే జరుగుతుందని కార్పొరేషన్ లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ లో కొన్ని ప్రాంతాల్లో ఆర్మీ స్థలాలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం వారి నుంచి ఎన్ఓసి లు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి కానీ అందుకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అట్టి నిర్మాణాలను కూల్చకుండా చర్యలు తీసుకోకపోవడం పై కార్పొరేషన్ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**నోటీసులు ఇచ్చి కూల్చి వేస్తాం**

**టిపిఓ రాకేష్ సింగ్**

గత టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లో నిర్మాణాలు జరిగాయని,వాటిని తిరిగి పరిశీలించి నోటీసులు జారీ చేసి కూల్చి వేస్తామని తెలిపారు.

### పీర్జాదిగూడ వాడవాడల

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



**ఘట్కేసర్ ఆగస్టు, 26 జనం సాక్షి :**

శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పీర్జాది గూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు, ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఇతర మునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడటానికి గణేశుడి మట్టి విగ్రహాలను ఆరాధించాలి

- **కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్.**



**తాండూరు అగస్టు 26(జనంసాక్షి) :** పర్యావరణాన్ని కాపాడటానికి గణేశుడి మట్టి విగ్రహాలను ఆరాధించాలని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో ప్రీ-గనేష్ చతుర్థిని లార్డ్ గణేశుడి పర్యావరణ అనుకూలమైన క్లే విగ్రహాలను ప్రోత్సహించే గొప్ప ఇతివృత్తంతో జరుపుకున్నారు. ఈ వేడుక భక్తి, సృజనాత్మకత మరియు పర్యావరణ అవగాహనతో గుర్తించబడింది. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన మట్టి విగ్రహాలను, గణేష్ చతుర్థి యొక్క నిజమైన ఆత్మను ఆరాధించడం ఎంతో ప్రాముఖ్యత అన్నారు.గణేష్ చతుర్థి సమయంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠాపించాలన్నారు. మట్టి గణేశుడితో నీరు, నేల కాలుష్యం నుండి కాపాడుతుందన్నారు. సాంస్కృతిక విలువలను బలోపేతం చేయడమే కాకుండా పర్యావరణ-చేతన వేడుకల సందేశాన్ని కూడా వ్యాప్తి చేస్తుందన్నారు. కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ సంప్రదాయాలను బాధ్యత, భక్తితో పెంచుకుం నేందుకు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సతీష్ పాటు బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన

### కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్‌లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు



**ఉప్పల్ ఆగస్టు 26 (జనంసాక్షి):** ఉప్పల్‌లోని విటి కమాన్ వద్ద గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ గారు ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,మహంకాళి రాజు ముదిరాజ్,మాశెట్టి రాగవేందర్ గుప్తా కాయ హనుమంత్ ,బోడిగా మల్లేష్ గౌడ్,తోకట రాజు,కావాలి రాము ముదిరాజ్,రంగుల్లా శేఖర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

## పసుపు నీటితో ఠాగూర్ ఆడిటోరియం

### శుభ్రం చేసిన బిఆర్ఎస్వి నాయకులు



**ఓయూ ఆగస్టు 26 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆడిటోరియం పరిసర ప్రాంతాలలో పసుపు నీళ్లతో శుభ్రం చేసిన బిఆర్ఎస్వి నాయకులు.ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీ కి రేవంత్ రెడ్డి వేల మంది పోలీసులు, ఇనుప కంచెలను అడ్డుపెట్టుకొని పిరికిపంద లాగా ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన రేవంత్ రెడ్డి విద్యార్థులని అక్రమంగా ముందు అరెస్ట్ చేసి, ఓయు కి రావడం కాదు మీరు విద్యార్థులకి ఇచ్చిన హామీలు నెరవేర్చితే మేము ఏ నీకు పూల మాలలతో స్వాగతం పలుకుతాం ముఖ్యమంత్రి గారూ,అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఎన్నో ఆశలతో మీరు ఉద్యోగాల గురించి చెప్తారు అని ఎదురు చూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిపోయింది. అని ఆవేదన వ్యక్తం చేశారు.

## సయిద్ మృతి పార్టీకి తీరని లోటు ఎంపిర్



**ఉప్పల్ ఆగస్టు 26 (జనంసాక్షి):** ఓల్డ్ రామంతాపూర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయిద్ మృతి వారి కుటుంబానికి,కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సౌండ్ బాక్సులు అందజేత

**కేశంపేట, ఆగస్టు 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామ యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడే వినాయకుడి మండపాలకు గ్రామ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ సౌండ్ బాక్స్ లను అందజేశారు. ఆరెకటిక సంఘం , బజరంగ్ దళ్ యూత్, వడ్డెర సంఘాలకు 51 వేల విలువ గల, వాల్యా తండా వాసులకు 11 వేల రూపాయిల విలువగల సౌండ్ బాక్స్ లను అందించారు. గ్రామంలో ఆరు వినాయకుడి మంటపాలలో ఏర్పాటు చేసుకునేందుకు వినాయకుడి విగ్రహాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, గోపాల్ నాయక్, రవి నాయక్, లింగం నాయక్, సందీప్ నాయక్ , సురేష్ కుమార్, శ్రీను నాయక్, సంతోష్ పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

- 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి
- మోమిన్ పేట సిఐజి వెంకటే

**మోమిన్ పేట ఆగస్టు 26(జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటే సూచించారు. మంగళవారం ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీలతో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు,రాత్రి వేళల్లో గుంపులు, విద్యుత్ వైర్ల కింద విగ్రహాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ల వినియోగం అనుమతించబడుతుందని చెప్పారు. మండపాల్లో మద్యం సేవించడం, పేకాట,అసభ్యకర నృత్యాలు, అన్యమతాలను కించపరిచే ప్రసంగాలు,పాటలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలన్నది అని మోమిన్ పేట సిఐ డి వెంకటే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్సై అరవింద్ ఆర్ ఐ గోవర్ధన్ గౌడ్ విద్యుత్ శాఖ ఏఈ వెంకటే వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచండి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి
- మాజీ జెడ్పిటిసి మధుకర్

**మర్పల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులకు యూరియా కొరత ఏర్పడిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్ అన్నారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. రైతులు పడుతున్న యూరియా కష్టాల గురించి వ్యవసాయ అధికారి శ్రీకాంత్ కు వివరించారు. రైతులకు ఇబ్బంది పడకుండా సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం మండల డిప్యూటీ తహసిల్దారు పరశురాం కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రైతులందరూ మళ్లీ కెసిఆర్ ప్రభుత్వాన్ని రావాలని కోరుకుంటున్నారని, గత కెసిఆర్ ప్రభుత్వం రైతులందరికీ 24 గంటల ఉచిత కరెంటు, సరిపడా యూరియా అందుబాటులో ఉంచారన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను మరిచి పాలన చేస్తున్నది అన్నాడు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత మండలం అయిన మర్పల్లిలో యూరియా కోసం రైతులు ధర్నా చేస్తుంటే వారు మాత్రం ఏం మాట్లాడడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముద్దునిద్ర వీడి రాష్ట్ర రైతులందరికీ సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో రమేష్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మధుకర్, పాండు, గోపాల్ రెడ్డి, అనిల్, పీరియా నాయక్, వెంకటేష్, రవీందర్, గఫార్, కాజా, వికాస్, జయరాజ్, ఆకాష్, బాలేష్, దీపక్, సుభాష్, హలీం, రాము, మచ్చేందర్, డానియల్, రింకు, దయాకర్, నవీన్, ప్రవీణ్, విజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన

### మల్కాజిగిరి డీసీపీ



**మల్కాజిగిరి, ఆగస్టు26 (జనంసాక్షి):** రాబోయే గణేష్ నిమజ్జనం సందర్భంగా నేరేడ్‌మెట్ పరిధిలోని సఫీల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ లోని బేబీ పాండ్‌లో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను మల్కాజిగిరి డీసీపీ శ్రీమతి పద్మజా రెడ్డి, కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి పరిశీలించారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై వారు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా, శాంతి భద్రతల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీసీపీ పద్మజా రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యావరణ హితమైన నిమజ్జనాన్ని ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, రద్దీని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ సిఐ సందీప్ కుమార్, జీహెచ్ఎంసీ డిఈ మహేశ్వర్,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ రుత్విక్, కో-కన్వీనర్ సూరజ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన




**మర్పల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల సమస్యలను ప్రభుత్వం పట్టించు కున్న పాపాన లేదని వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు కల్పించుకొని మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నవీన్ పేర్కొ న్నారు. మంగళవారం మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మండల డిప్యూటీ తహసిల్దార్ పరుశురాములకి వినతి పత్రాలు ఇచ్చి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గుంతల మాయమైన రోడ్లను తక్షణమే బాగు చేయాలని, రైతులకు యూరియా దొరకక రోడ్లపై ధర్నా చేసే దృష్టి ఎదురైందని రైతులకు వెంటనే సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని వారన్నారు. గ్రామాలలో పారిశుద్ధం అస్తవ్యస్తంగా తయారైందని, గ్రామంలో చెత్త సేకరణ ట్రాక్టర్ సరిగ్గా తిరగడం లేదన్నారు. తక్షణమే ప్రజలే ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవి, ఉపాధ్యక్షులు జిల్లా శివరాజ్, జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, రాజేందర్, బస్తే పురం విజయలక్ష్మి, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, రఘు, మండల స్థానిక సంస్థల ఇంచార్జి యాదవ రెడ్డి, శ్రీమంత్ కుమార్, గణేష్, అన్నపూర్ణ, బలరాం గౌడ్, రమేష్, మధు, శ్రీకాంత్, శాంత కుమార్, భద్రప్ప, సుభాష్, అమర్నాథ్, పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలకు శాశ్వత విముక్తి

- శరవేగంగా కొనసాగుతున్న ఎస్ఎన్‌డిపి పనులు
- మున్సిపల్ కమిషనర్,ఎస్ఎన్ డిపి అధికారులు,కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి



**బోడుప్పల్ ఆగస్టు 26 (జనంసాక్షి):** వర్షాకాలం వచ్చిందంటే వరద నీటిలో ఇండ్లు మునిగిపోయి,ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయి,పిల్లల సర్టిఫికెట్లు తడిచి పోయి బిక్కుబిక్కున ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల కన్నీటి కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయి. బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిపేందుకు సుమారు 110 కోట్ల నిధులతో ప్రారం భమైన ఎస్ఎన్ డిపి పనులు శరవేగంగా చకచకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావుతో కలిసి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవిఎస్ ఎన్‌డిపి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రారంభమైన ఎస్ఎన్‌డిపి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలను తొలగించేందుకు కాంగ్రెస్ పెద్దల చొరవతో ఎస్ఎన్‌డిపి పనులు పున: ప్రారంభమై యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలకు విముక్తి లభించబోతుంది. ఎస్ఎన్‌డిపి పనులు శరవేగంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు,ఎస్ఎన్‌డిపి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంట్రాక్టర్లకు పీర్జాదిగూడ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

# మట్టి విగ్రహాలను ప్రతిమలను ప్రోత్సహించండి

## పర్యావరణాన్ని కాపాడండి

- కార్పొరేటర్ కొలుకుల జగన్




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26 (జనంసాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు మండపాలలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకొని పర్యావరణాన్ని కాపాడాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం భూదేవి మహిళా పరుపతి సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్, భూదేవి హిల్స్, మైసమ్మ నగర్,ఆల్విన్ కాలనీ పేస్-2, సాంస్కృతిక సేవాసమితి వారు నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన భూదేవి మహిళా పరపతి సంఘ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, మల్లారెడ్డి, శ్రీధర్, బ్రహ్మానంద చారి, త్రివేణి, రామ్మోహన్ గౌడ్, మధు, సాంస్కృతిక సేవాసమితి సభ్యులు,వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు ,కాలనీ వాసులు, మండపాల నిర్వహకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి

- ఆయన జీవితం యువతకు ఆదర్శం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**బోడుప్పల్ ఆగస్టు 26 (జనంసాక్షి):** పేదల పక్షపాతి సురవరం సుదాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని ఆయన విద్యార్థి రాజకీయజీవితం అఖిల భారత విద్యా ర్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)తో ప్రారంభించి,జాతీయ ప్రధాన కార్యదర్శిగా,గల్లీ నుండి ఢిల్లీ వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని కొనియా డారు. అనేక ఉద్యమాలు చేపట్టి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారని,రెండు సార్లు ఎంపీగా పనిచేసిన అపార అనుభవం కలవాడన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి అనేక ప్రజా ఉద్యమాలు రైతు ఉద్యమాలు,గిరిజన ఉద్యమాలు, సామజిక ఉద్యమాలు చేసి నీతి నిజాయితితో, నిస్వార్థంగా తన జీవితాన్ని గడిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు కృష్ణ, శ్రీను, వెంకట్, సాయి, తేజ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించండి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మాజీ కౌన్సిలర్ వసంత , డాక్టర్ రాధా



**తాండూరు అగస్టు 26(జనంసాక్షి):** సీజనల్ వ్యాధుల పై జాగ్రత్తలు పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ కౌన్సిలర్ వసంత ,డాక్టర్ రాధా పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 16వ వార్డు పూడూరు కాలనీలో వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ గిరిధర్ పిలుపుతో పూడూరు కాలనీలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పై పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వసం త , డాక్టర్ రాధా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అందరూ దోమల నియంత్రణ పై శ్రద్ధ చూపాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు .నీటి తొట్లో, వాటర్ బాటిల్లలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పు డు శుభ్రపరచుకోవాలని మన ఆరోగ్యం పట్ల మనం జాగ్రత్త పా టిస్తే ఆరోగ్యకరంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయలక్ష్మి వైదేవి ఆశా వర్కర్లు అరుణ, యాదమ్మ ఉన్నారు.

# రాష్ట్ర కమిటీకి ఎన్నికైన

## కుత్బుల్లాపూర్ సిపిఐ నాయకులు




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26 (జనంసాక్షి) :** రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ముగ్గురుని ఎంపిక చేశారు. ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు గాజులరామారంలో జరిగిన సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలో నూతన కమిటీలో నియోజకవర్గానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉమామహేష్ ను రాష్ట్ర కార్యవర్గం లోకి ఆహ్వానించారు. సీనియర్ సిపిఐ నాయకులు కె.యేసు రత్నం, స్వామిలను ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ లోకి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మంగళ వారం ఓ పత్రిక ప్రకటన నిధులు చేశారు. తమను రాష్ట్ర కమిటీ లోకి ఎన్నుకున్న నాయకత్వాకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజలకు భారంగా మారిన ఆస్తి పన్నును తగ్గించాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్ పరిధిలోని పేద ప్రజలు నివసిస్తున్న పలు ప్రాంతాలలో ఆస్తిపన్ను రూపంలో ప్రభుత్వం ఆర్థిక భారాన్ని మోపడం ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. మంగళవారం ఈ మేరకు ఇరు సర్కిల్ ల డిప్యూటీ కమిషనర్ ల ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక ఆస్తి పన్ను, పెనాల్టీ రెండు మాఫీ చేయాలని డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి లను కోరారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నె రాజు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు మన్నే బాలేష్, గుబ్బల లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద

## అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన కీ.శే. గుల్యా గారి అంజనేయులు గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భార్య గుల్యాగారి సక్కుబాయి, కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# డీజేలకు అనుమతి లేదు

- ఎస్సై అబ్దుల్ రవూఫ్



**మర్పల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రవూఫ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మర్పల్లి మండలం పరిధి లోని గ్రామాల వినాయక మండప నిర్వాహకులతో మత పెద్దలు డిప్యూటీ తహసిల్దార్ పరశురామ్‌తో కలిసి శాంతి సమావేశం నిర్వహించారు. సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపంల నిర్వాహకులు రాత్రి సమ యంలో కనీసం ఇద్దరు అందుబాటులో ఉండి భద్రత చూసుకోవాల న్నారు. గణేష్ మండపం చుట్టూ ఎలాంటి విద్యుత్ తీగలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ %https://police portal.tspolice. gov.in/index. htm% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా నిర్వాహకుల బాధ్యత తీసుకోవాలని ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## చౌదరిగుడా కళ్లు కంపోర్డ్‌లో ఘర్షణ

• కళ్లుకు పోయిన వ్యక్తి పై యజమాని చిసాతో దాడి



**జిల్లేడు చౌదరిగుడా ఆగస్టు 27 (జనంసాక్షి):** జిల్లేడ్ చౌదరిగుడా మండల కేంద్రంలో ఉన్న కళ్ళు కంపోర్డు యజమాని బావయ్య అనే వ్యక్తి పై దాడిచే శారు. ఈ ఘట్టన మంగళవారం రోజు సాయంత్రం చోటుచేసుకుంది. అంతలోనే ఆ శాఖ పోలీస్ అధికారులు తనిఖీకి రాగా వారి ముందే ఘర్షణ చోటు చేస్తుందని బావయ్య పేర్కొన్నారు. అధికారుల ముందే కళ్ళు అడుగుతావా అంటూ దుకాణం యజమాని అతి దారుణంగా కళ్ళు చీసా తీసుకొని తల పగిలేలా దాడి చేశాడని పేర్కొన్నారు. దిక్కున చోట చెప్పుకోరా అంటూ దాడి చేశాక బెదిరిస్తున్నాడని బావయ్య పేర్కొన్నారు. జిల్లేడు చౌదరి గూడ మండల పోలీస్ స్టేషన్లో బావయ్య ఫిర్యాదు చేయగా, దాడి చేసిన కళ్ళు దుకాణం యజమానిపై కేసు నమోదు చేశామని ఎస్సై విజయ్ పేర్కొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి ఆగస్ట్ 26 (జనంసాక్షి):** మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని నర్సాపూర్ పెద్ద తండా గ్రామానికి చెందిన రామావత్ జమ్మిబాయి ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు . అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపారు. పంపిన రూపాయలను గ్రామ బిఆర్ఎస్ నాయకులు గోపాల్, రాందాస్, మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు . ఈ కార్యక్రమంలో నిల్ సింగ్, నరేష్, సురేష్, రాజేష్, లాలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి యుతంగా వినాయక పండుగ జరుపుకోవాలి

• దోమ ఎస్సై వసంత్ జాదవ్



**దోమ ఆగస్ట్ 26 (జనంసాక్షి):** దోమ మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులతో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్ఐ వసంత్ జాదవ్.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండుగను ప్రతి ఒక్కరూ ఎలాంటి ఆటంకం లేకుండా శాంతి యుతంగా జరుపుకోవాలని ఆన్ లైన్ అనుమతి తీసుకోవాలని డీజేలకు అనుమతి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం పరిధిలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి

**మొయినాబాద్ ఆగస్టు 26 (జనంసాక్షి):** మేత మేస్తూ కరెంటు తీగలు ఆవు నోట్లోకి పోవడంతో కరెంటు షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన తోల్కట్ట గ్రామలో చోటుచేసుకుంది. మంగళవారం మండల పరిధిలోని తోల్కట్ట గ్రామానికి చెందిన మక్బూల్ అనే రైతు రోజు మాదిరిగానే తన ఆవులను మేత మేయడానికి గ్రామ సమీపంలో గడ్డి వేయడానికి తోలుకెళ్లాడు గ్రామ సమీపంలో గల హైదరాబాద్ వ్యక్తి వాళ్లు తమరు పక్కన కరెంటు వైర్ దారి పోయిన వేయడంతో ఆవు గడ్డి తినడానికి పోయి కరెంటు వైర్లను నమ్మడంతో కరెంటు షాక్‌తో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో ఆ రైతు మక్బుల్ లబో దిబో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ మృతి చెందిన రోజు ఐదు లీటర్ల పాలు ఇస్తుండేదని . ఆవు విలువ 90000 ఆరోపిస్తూ ఏడవ సాగారు దీంతో గ్రామస్తులు మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ గ్రామ ప్రజలు అక్కడికి చేరుకొని బాధితున్ని ఓదారుస్తూ న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ఓదార్చారు. మృతి చెందిన బాధితుడు మబ్బులను ఫామ్ హౌస్ యజమాని నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వము రైతును ఆదుకోవాలని పేర్కొంటున్నారు.

## పీజెటిఏయు వీసి, రిజిస్ట్రర్ల కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ శాస్త్రవేత్తల నిరసన

• మెమోలు రద్దు చేయాలని, శాస్త్రవేత్తల నిరసనతో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు

**రాజేంద్రనగర్,ఆగస్టు26(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం పై ఉపకులపతి ప్రొఫెసర్ అబ్బాస్ జానయ్య, రిజిస్టర్ ల కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ శాస్త్రవేత్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే పవన్ చంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (తాజా) ఆధ్వర్యంలో ఉపకులపతి ప్రొఫెసర్ అందాస్ రిజిస్టర్ రిజిస్ట్రార్ ను కలిసి ప్రమోషన్ల నిరాకరణ శాస్త్రీయత లేని స్కూల్ కార్డు రూపకల్పన వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకువచ్చామని, ఉద్యోగుల విన్నపాలను పట్టించుకోకుండా ఈరోజు కక్ష పూర్వకంగా ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నంలో భాగంగా అప్రజా స్వామీకంగా శాస్త్రవేత్తలకు బోధన సిబ్బంది మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్లకు శిక్షణ కార్యక్రమంలో 15 నిమిషాలు ఆలస్యం అయ్యారని కారణంతో ప్రవర్తన నియమావళి ఉల్లంఘించారని నోటీసులు మెమోలు జారీ చేయడం జరిగింది. విశ్వవిద్యాలయ చరిత్రలో ఏ రోజు కూడా సకలజనుల సమ్మె మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులకు జారీ కానీ నోటీసులను ఈరోజు వ్యవస్థలు కక్షపూరితంగా చేస్తున్న పాలనలను తప్పులను ప్రశ్నిస్తున్నందుకు మెమోలు ఇవ్వడం ఎమర్జెన్సీని తలదన్నే పరిస్థితిలను గుర్తు చేస్తుందని తెలంగాణ విశ్వవిద్యాలయ వ్యవసాయ శాస్త్రవేత్తల సంగం (తాజా) ప్రకటనలో ఖండించడం జరిగింది. ఒక వైపు నిన్న సీఎం



రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో రండి ప్రశ్నించండి నేను సమాధానం చెప్తా పరిష్కారం చూపుతా అంటూ ఉంటే వ్యవసాయ యూనివర్సి టీలో మాత్రం కక్షపూరితంగా చర్యల వల్ల ఉద్యోగులు శాస్త్రవేత్తలలో తీవ్ర అసంతృప్తికి కారణమవుతుంది. సందర్భంగా ఇమెయిల్ ఇచ్చిన సందర్భంగా మెమోలిచ్చిన సందర్భంగా వ్యవసాయ యూనివర్సిటీలో కాలేజ్లలో అగ్రికల్చర్‌లలో ఎక్స్టెన్షన్ స్టేషన్స్లో అన్నిట్లల్లో కూడా నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన వ్యక్త పరిచారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందజే శారు. ఈ నోటీసులు మెమోలు పర్వం ఇంతటితో ఆపకుంటే తీవ్ర పర్యావ సానం ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డాక్టర్ కి కమలాకర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్స్ సౌజన్య, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.రమేష్, కోశాధికారి డాక్టర్ పి.ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి కట్టు దిట్టమైన ఏర్పాట్ల కొరకు పరిశీలన

• కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్‌నగర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** మన్సూరాబాద్ పెద్ద చెరువు కొలను ప్రాంగణంలో రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమం సాఫీగా, సురక్షితంగా, శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, పోలీసులు సంబంధిత శాఖలతో కలిసి కట్టుదిట్టమైన ఏర్పాట్ల కొరకు ఆ ప్రాంతాన్ని వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిబ్బందితో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ పెద్ద చెరువు వద్ద రాకపోకలు సాఫీగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు చేయాలని వారు సూచించారు. పెద్ద చెరువుకు నలుదిక్కుల నుండి వచ్చే రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ వారు తెలిపారు. భక్తుల భద్రత కోసం అదనపు సిబ్బంది మోహరింపు, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు, నిరంతరం విద్యుత్తు సదుపాలని కల్పించాలని, అత్యవసర సేవలు అందుబాటులో ఉండే విధంగా తగిన సూచనలు చేశారు. ప్రతి భక్తునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం చేయగలగడమే మా ప్రధాన కర్తవ్యమని వారు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసి, పూర్తి స్థాయిలో అమలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్,



సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

• కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, సామాజిక కోణంలో ఇది చాలా కీలకమని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పార్టీ క్యాస్టల్ టౌన్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి విజయ్ కుమార్ తన చేతుల మీదుగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ కాలుష్యం ప్రపంచానికి యమపాశమై కూర్చుందని, ఇప్పటికైనా మేల్కొనకపోతే త్వరలోనే భూగోళం అగ్నిగోళంగా మారి అంతమైపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆయన అన్నారు. భారతదేశ ప్రజలు వినాయకుడి మహా పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా వస్తుందని, అయితే వివిధ రంగులు, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను ముడి వస్తువులుగా వాడి వినాయక ప్రతిమలను తయారు చేయడం, నిమజ్జనం రోజున వాటిని రాష్ట్రంలోని అన్ని ప్రధాన నీటి వనరులలో వేయడం వల్ల నీటి కాలుష్యం, నేల కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కొండా విజయ్ కుమార్ వివరించారు. అందుకే హెూప్



ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీలైనంత మేర మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ భక్తికి భక్తి, ముక్తికి ముక్తి లభించేలా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. వినాయక చవితి మహా పర్వదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా వైభవంగా జరుపుకోవాలని అందరికీ వినాయక చవితి పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, శ్రీదేవి, స్కూల్ సీఈవో మురళి శంకర్, ఫౌండేషన్ ప్రతినిధులు సింగదాసరి రాజశేఖర్, స్థానికులు మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**కొడంగల్ ,ఆగస్టు 26(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ బి.విజయ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల నాయకులు బూత్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ డ్యూటీ తహసిల్దార్ అనిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలపై బస్తి బాట పట్టిన విద్యుత్ అధికారులు

- **టిజీఎస్పీ డిసీఎల్ సిఎండి ఆదేశాల మేరకు విద్యుత్ తనిఖీలు**

**నిజాంపేట్ ఆగస్టు 26(జనంసాక్షి):** టీజిఎస్పీడీసీఎల్ సిఎండి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు బస్తి బాటలో భాగంగా మంగళవారం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ , 191 , నిజాంపేట పాత విలేజ్ వీధిలో తిరుగుతూ కాలనీ సమస్యలను ప్రజల ను అడిగి తెలుసు కుంటూ , విద్యుత్ లైన్ లకి అడ్డుగా ఉన్న కేబుల్ లైన్లు తొలగించాలని అధికా రులను సూచిస్తూ అలాగే భండారి లేఔట్ లో దగ్గర దగ్గర ఉన్న ట్రాన్స్ఫా ర్మర్లను , పది అపార్ట్మెంట్ నీ కలిపి ఒక ట్రాన్స్ఫార్మర్ పెడితే ఎలా ఉం టుంది అని స్టడీ చేయడం జరిగింది, కాలనీలోని వివిధ రోడ్లు క్షేత్రస్థాయిలో తిరుగు తూ ఫీడర్ లోవోల్టేజ్, ట్రిప్పింగ్ గురించి తెలుసుకుంటూ ఇలాంటి సమస్య లను పరిష్కరిస్తామని స్థానికులకు తెలియజేసిన అధికారులు, ఈ కార్యక్ర మంలో భండారి లేఔట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్య క్షులు నరసింహరాజు, సెక్రటరీ రవీంద్రబాబు, బాలరాజు, రోజా, కళ్యాణి, లక్ష్మి, రవి హనుమంతరావు, చీఫ్ ఇంజినీర్ మేడ్చల్ జోన్ కామేష్, సూపర్డెంట్



ఇంజనీర్ మేడ్చల్ సర్కిల్ రవికుమార్, డివిజనల్ ఇంజనీర్ కూకట్పల్లి జనప్రియ, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మియాపూర్ హరికృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నిజాంపేట్ డి రాజు , సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రామ చంద్రరావు, లైన్ ఇన్స్పెక్టర్ గోపాల్ , శ్రీనివాస్, రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు .

# మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని సేవారత్న అవార్డుల ప్రదానం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి) :** భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన మదర్ తెరిసా జయంతిని పురస్కరిం చుకొని మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవారత్న పురస్కారాలను అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ తెలుగు విభాగం పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్‌తో కలిసి ప్రసంగించారు. ఇందులో భాగ ంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదా పూర్ డివిజన్ పరిధి స్వాతి హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన మదర్ తెరిసా జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. క్రొవత్తు లను వెలిగించి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న మూల సూత్రాన్ని వంట పట్టించుకున్న మదర్ తెరి సా భారతదేశంలోని కోల్కతా మహానగరంలో కు ష్టు వ్యాధిగ్రస్తుల కోసం చేసిన సేవలు వెలకట్ట లేనిమన్నారు. దాదాపు 45 సంవత్సరాలు భారతదే శంలో పాటు ప్రపంచంలోని ఇతర దేశాలలో సైతం తన సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరిగిందని, ఇందుకుగాను యావత్ ప్రపంచం



ఆమెను సెయింట్ మదర్ తెరిసా గా అభివర్ణించి గౌరవించుకోవడం జరిగిందన్నారు. అల్బేనియా దేశంలో జన్మించి భారతదేశ పై ఉన్న మక్కువతో ఇక్కడికి విచ్చేసి కోల్కతాలో ఒక సేవా సంస్థను ఏర్పాటు చేసి వేలాదిమందికి ప్రత్యక్ష సేవలు అం దించడం ద్వారా ఆమె మహోన్నత వ్యక్తిగా భార తదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. మదర్ తెరిసా ఆశయ స్ఫూర్తిని ప్రతి భారతీయుడు తమ భుజస్కందాలపై వేసుకొని మానవత్వం, సేవాభా వాన్ని పెంపొందించుకొని భారత దేశ కీర్తి ప్రతి ష్టలను ప్రపంచపటం పై రెపరెపలాడించాలని వా రు ఆశాభవం వ్యక్తం చేశారు. మదర్ తెరిసా సేవ లకు గుర్తుగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన కొంతమంది గొప్ప వ్యక్తులను గుర్తించి వారికి 'సేవారత్న' అవార్డులను బహుకరించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు ఎన్. సుజాత, ఎన్.శ్రీకాంత్, రామ్మోహన్, సామాజి కవేత్త డాక్టర్ అరికపూడి రఘు, సామాజికవేత్త మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు పాటూరి వెంకటేశ్వరరావు ఈ ఏడాదికి మదర్ తెరిసా సేవా రత్న పురస్కారాలను అందుకోవడం జరిగిందని, వారికి దృశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం అందించి సంస్కరించుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో స్వాతి హై స్కూల్ కరస్పాండెంట్ రాగం మల్లికార్జున యాదవ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్, ఎం. బసవలింగం, సత్య సాయి సేవ సమితి సభ్యు లు డాక్టర్ రామన్న, వివి కేశవరావు, సుబ్బారావు, మూర్తి, జి.వి రావు, విష్ణు ప్రసాద్, శివరామకృష్ణ, పాలం శ్రీను, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం



**రాజేంద్రనగర్, ఆగస్టు26(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల ప్రతిమలనే పూజిద్దామని నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే కాలనీలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోల్ల శ్రీరాములు లుతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేపిఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్, నాయకులు శ్రవణ్ కుమార్ , పంపాల రాజు , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**అల్కాపూర్ టౌన్షిప్ లో:** ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ తర్వాత కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

### పర్యావరణంను కాపాడుదాం




**దోమ ఆగస్ట్ 26 (జనంసాక్షి):** యంగ్ అండ్ ఎకో క్లబ్ ప్రాథమిక పాఠశాల తిమ్మాయిపల్లి నందు విద్యార్థులచే మట్టి వినాయకుల విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సం దర్భంగా విద్యార్థులకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయూరాలు భాగ్యలక్ష్మి టీచర్ వివరించారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాం టి నష్టము లేదని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. విద్యా ర్థులకు చిన్నప్పటినుండి పర్యావరణ పట్ల అవగాహన కలిగి ఉం డాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మట్టి విగ్రహాలను వాడు దాం పర్యావరణం కాపాడుదాం అంటూ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ప్రధానోపాధ్యయులు నర్సింలు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## చిరు వ్యాపారస్తులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**చేవెళ్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** చేవెళ్ల కేంద్రంలోని చిరు వ్యాపారుల డబ్బా లను ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని తొలగిస్తున్నందున వారికి ప్రత్యా మ్నాయమైన స్థలాన్ని వారి కేటాయించాలని, వారికి ప్రభుత్వం ఆర్థికంగా కూడా వారికి సాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజ వర్గం కన్వీనర్ కే.రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇక్కడ చిన్న వ్యా ఓపారస్తులకు డబ్బాలే ప్రత్యామ్నాయం వాళ్ల షట్టర్లు కానీ లేవు చాలా చిన్న వ్యాపారస్తులు రోజువారీగా చేసుకుని జీవనం సాగిస్తారు. ప్రభుత్వం తక్షణమే ఆలోచించి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ సీనియర్ నాయకుడు యం.సుధాకర్ గౌడ్, పాపయ్య, యండి.ఏసు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు



**హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆగస్టు 26 (జనంసాక్షి):** సిద్ధి స్కూల్‌లో వినాయక చవి తి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉ పాధ్యాయులు కలిసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొం దారు. కార్యక్రమంలో విద్యార్థులు గణపతి భక్తి గీతాలు ఆలపించారు, నృత్యా లు, నాటికల ద్వారా గణేశుడి మహిమను ప్రదర్శించారు. ఉపాధ్యా యులు పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించి, విద్యా ర్థులను పర్యావరణహిత పండుగ జరుపుకోవాలని ప్రోత్సహించారు. డైరెక్టర్ సత్య శర్మ మాట్లాడుతూ, "సిద్ధి స్కూల్‌లో ఇప్పటికే నాణ్యమైన విద్య అంది స్తు న్నాం. త్వరలోనే అల్విన్ కాలనీలో కొత్త స్కూల్ ప్రారంభించబోతున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశా రు. చివరగా ప్రసాదం పంపిణీ,అందరిలోఆనందం, ఐక్యతను పంచుకున్నారు.

### నారాయణ ఈ టెక్నో పాఠశాలలో

## వినాయక చవితి సంబరాలు

**హైదరాబాద్ ఆగస్టు 26 (జనంసాక్షి):** నారాయణగూడ లోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా పాఠశాలలో గణేష్ ఉత్సవాలను పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా విద్యార్థులు శివ పార్వతుల గణేష్ వేషధారణలో పాఠశా లకు విచ్చేసి అందరిని అలరించారు. బాల్యం నుండే విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన కలిగించి మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం నేర్పించడం ఎంతో మంచి విషయమని పాఠశాల కార్యక్రమానికి విచ్చేసిన ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నూర్ మేడం, పాఠశాల ఆర్ఎన్ డి మహేశ్వరి, మీనా, పాఠశాల ఈ చాంప్స్ రాధిక పాఠశాల ఏజీఎం బాల పరమేశ్వర్ యాజమా న్యాన్ని ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హర్నీ త్, ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మోహినిసా, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, పాఠశాల ఏవో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



**నిజాంపేట్ ఆగస్టు 26 (జనంసాక్షి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కెఎస్ఆర్ ముఖ్య అనుచరుడు మన్నే మహేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భం గా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ శాలువాతో మన్నే మహేష్ యాదవ్ ను సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనంసాక్షి

## బొంరాస్ పేట బ్రిడ్జిపై నుండి తాత్కాలిక రాకపోకలకు అనుమతి

- జనంసాక్షి కథనానికి స్పందన




**బొంరాస్ పేట,ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల కేంద్రానికి వెళ్లే బ్రిడ్జి సమీపంలో తాత్కాలిక రోడ్డు భారీ వర్షాలకు కొట్టుకుపోయిందని ఈనెల 21న జనం సాక్షి కథనం ప్రచురించింది.వాహనదారుల ఇబ్బందులను చూసి పత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు భారీ వాహనాలు కాకుండా చిన్న వాహనాలను బ్రిడ్జిపై నుండి రాకపోకలు సాగించేందుకు అనుమతించారు.గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పడ్డ వాహనదారులు ప్రజలకు ప్రయాణించేందుకు మార్గం సుగమం అయ్యింది.

## ఉదయాన్నే రోడ్డుపైకి వచ్చిన మున్సిపల్, పోలీస్ అధికారులు

- చిరువ్యాపారులకు ప్రత్నాయ స్థలం చూపించాలని పీపీఐ నాయకుల డిమాండ్



**చేవెళ్ల,ఆగస్టు 26 (జనంసాక్షి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న చిరువ్యాపారుల డబ్బాలను చేవెళ్ల మున్సిపాల్, పోలీస్ అధికారులు తొలగించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి చేవెళ్ల మున్సిపాల్ అధికారులు, పోలీస్లు సిబ్బందితో కలిసి చిరువ్యాపారులైన కూరగాయలు, పండ్లు, పూలు, టీ, టిఫిన్ సెంటర్లు, ఐరనపు తదితర డబ్బాలను జెసీబీ సహాయంతో తొలగించారు. తొలగించిన వ్యర్థలను ట్రాక్టర్లతో వేసుకుని దూరంగా తీసుకెళ్లారు. డబ్బాలను తొలగించొద్దని చిరువ్యాపారులు మున్సిపాల్ అధికారులను వేడుకున్న పట్టించుకోలేదు. అధికారుల తీరు తమ జీవితాలు రోడ్డుపై పడ్డాయాని బాధితులు బోరుమంటు విలపించారు. పోలీస్లలు, మున్సిపాల్ అధికారులకు వ్యతిరేకంగా భాదితులు నినాదాలు చేశారు. కనీసం డబ్బాల్లోన్న వస్తువులను సైతం తీసుకుంటామన్న సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా తొలగించారని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ముందు ఉన్న చిరువ్యాపారుల డాబ్బాలతో పాటు పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడకు ఉన్న ఆయా రాజకీయ పార్టీల దిమ్మలను సైతం తొలగించారు. అయితే కొన్ని డాబ్బాలు రోడ్డుతో సంబంధం లేకున్నా మున్సిపాల్, పోలీస్ అధికారులు అత్సుహ్సాంతో జెసిబితో తొలగించడంపై అధికారుల పనితీరుపై భాధితులు మండిపడ్డారు. డబ్బాలు తొలగించిన భాదితులకు ప్రత్నాయంగా మరో చోట స్థలం చూపించి భాదితులకు న్యాయం చేయాలని పలువురు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ప్రీమియా అకాడమీ మోడల్ యునైటెడ్ నేషన్స్-25



**ఖైరతాబాద్, ఆగస్ట్ 26 (జనంసాక్షి) :** ప్రీమియా అకాడమీ ఆగస్టు-25లో నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్స్(ఎంయూఎన్) సదస్సు మంగళ వారం ముగిసింది. పలు పాఠశాలలకు చెందిన యువ ప్రతినిధులు అంతర్జాతీయ సమస్యలపై లోతైన చర్చలు జరిపి, వాదోపవాదాలు, చర్చా నైపుణ్యం, సమన్వయ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. సదస్సు ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథులు, అ కాడమీ యాజమాన్యం, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు హాజరయ్యారు. రెండు రోజుల పాటు డీ.ఐ. ఎస్. ఈ.సీ, యూ.ఎన్.హెచ్.ఆర్.సీ, ఫ్యూచరిస్టిక్ స్టార్ వార్స్ కమిటీ వంటి కమిటీలలో అణు నియం త్రణ, మానవ హక్కులు, ఆరోగ్య విధానం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ముగింపు వేడుకలో బెస్ట్ డెలిగేట్, హై కమండేషన్, స్పెషల్ మెన్షన్, బెస్ట్ రిపోర్టర్ అవార్డులు అందజేశారు. అలాగే ఔట్‌స్టాం డింగ్ ఆర్గనైజింగ్ కమిటీకి ప్రత్యేక సన్మానం చేశారు . ఈ సందర్భంగా వ్యవస్థాపకురాలు సిందూరి రెడ్డి మాట్లాడుతూ ఎంయూఎన్ వేదిక విద్యార్థులకు నాయకత్వం, వినయం, సానుభూతి పెంపొందించే అవకాశమిచ్చిందని అన్నారు. ప్రిన్సిపాల్ తృప్తి రావు మాట్లాడుతూ క్లిష్టమైన సమస్యల పరిష్కా రంలో విద్యార్థులు చూపిన క్రమశిక్షణ ప్రశంసనీ యం అని అభినందించారు. సాంస్కృతిక కార్యక్ర మాలతో ముగిసిన ఈ సదస్సు, యువతలో అంత ర్జాతీయ దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, నాయకత్వ విలువలను ప్రతిబింబించింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**బొంరాస్ పేట,ఆగస్టు 26 (జనంసాక్షి):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పాలిట పెన్నిదిగా నిలుస్తూ,పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించేందుకు తోడ్పాటు అందిస్తున్నాడని మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు.బొంరాస్ పేట మండలం ఏర్పుమళ్ళకు చెందిన నట్టలి పద్మమ్మకు రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.30,000 విలువ చేసే చెక్కును మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చిన్న నర్సింలు, వెంకటయ్య, అంజయ్య,బాబయ్య గౌడ్,అంజిలయ్య పాల్గొన్నారు.

## చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగిన రోడ్డు ప్రమాద బాధిత కుటుంబం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బాధితురాలికి న్యాయం చేస్తానని హామీ



**చేవెళ్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబీకులకు న్యాయం చేయాలంటూ బంధువులు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నాకు దిగారు. ప్రధాన రహదారి పక్కనే పీఎస్ ఉండడం, ఆందోళనకారులు రోడ్ల మీద భైఠాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. చేవెళ్ల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురైన పాప కృప (13) తండ్రి రవీందర్ (35) కుటుంబ సభ్యులు భార్య రత్నమ్మ , బంధుమిత్రులు, బీరెల్లి గ్రామ ప్రజలు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు బీజాపూర్ రహదారిపై బైఠాయించి న్యాయం చేయాలని ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నా దాదాపు 3 గంటలు నిర్వహించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బాధితురాలితో ఫోన్ లో మాట్లాడి నీకు న్యాయం చేస్తానని మాట ఇవ్వడం తో ధర్నాను విరమించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు రత్నమ్మ మీడియాతో మాట్లాడుతూ... నేను సంపాదించే భర్తను నా కూతురిని పోగొట్టుకున్నాను నాకు న్యాయం చేయాలి సీఎం రేవంత్ రెడ్డి సారు. నేను ఏఎన్ఎం గా కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్నాను నాకు పెర్మనెంట్ చేయాలి. నాకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సార్ ఫోన్ చేశారు నాకు న్యాయం చేస్తానన్నారు అని మీడియాతో తెలిపింది. నాకు న్యాయం చేస్తానని రాసిస్తేనే నేను ధర్నాను విరమిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పోలీసులు కలగజేసుకొని ఆమెకు వినతిపత్రాన్ని రాసేయడం జరిగింది. ఈ ధర్నా వలన మూడు గంటల పాటు వాహనాలు కిలోమీటర్ మేర ఎక్కడికక్కడ నిలిచిపోవడం జరిగింది.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- మండల విద్యాధికారి హరిలాల్
- నాగిరెడ్డిపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**బొంరాస్ పేట,ఆగస్టు 26(జనంసాక్షి):** మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి హరిలాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేయడం జరిగింది.అనంతరం గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థులతో బేస్ లైన్ జవాబు పత్రాలను ఎస్ఏ-1 జవాబు పత్రాలను స్వయంగా చదివించారు.ఎఫ్ఆర్ఎస్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సాయిలప్ప ఉన్నారు.

## వర్షం దాటికి దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



**దోమ ఆగస్ట్ 26 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని రాకొండతాండ వర్షం దాటికి ప్రమాదకరంగా గొయ్యి ఏర్పడింది.దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. తండావాసులు రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కలిసి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి వర్షానికి దెబ్బతిన్న రోడ్డును బాగు చేపిస్తానని లేకుంటే నా సొంత ఖర్చులతో రోడ్డు బాగు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, చాపల వెంకటయ్య, లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, బాబ్యానాయక్, నారాయణ, చాపల శ్రీనివాస్, వెంకట్ రామ్ రెడ్డి, మజ్జిగ రాజు, కొత్త అంజయ్య, రామచంద్రయ్య, గోవింద్ నాయక్,పాండు నాయక్, రెడ్డినా యక్, గుగ్గిల నరసింహులు, గ్రామస్తులు తండావాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు వనమోత్సవ కార్యక్రమం



**నిజాంపేట్ ఆగస్టు 26 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 100 ప్రోగ్రాం లో భాగంగా, మంగళవారం మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పబ్లిక్ టాయిలెట్స్‌ను మంగళవారం విద్యార్థులతో అధికారులు సందర్శించడం జరిగింది, ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ ఓడిఎఫ్ పరిధిలో ఉన్నది కావున, బహి రంగ మల మూత్ర విసర్జన చేయరాద ని, అందరూ పబ్లిక్, షీ టాయిలెట్లనే వాడాలి, బహిరంగ మల మూత్ర విసర్జన చేసినచో వారికి జరిమానా విధించబడుననీ అందరికి వివరించినారు, అదే విధంగా చర్చి గాగిలాపూర్ గవర్నమెంట్ స్కూల్ ప్రాంగణంలో చిన్న పిల్లలతో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, హార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .